

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 5 మార్చి, 2025 8 పేజీలు

సస్పెండ్ అయిన ఉపాధ్యాయుని పై విచారణ

కడప డిప్యూటీ డిఇఓ రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర–రామాపురం: మండలంలోని గువ్వలచెరువు ఎంపీపీ తెలుగు పాఠశాల నందు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మస్తాన్ వల్లి ని మంగళవారం కడప డిప్యూటీ డీఈవో రాజశేఖర్ రెడ్డి. చింతకొమ్మ దిన్నె ఎంఈఓ వెంకట్రామ్ రెడ్డిలు విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఖాజీపేట మండలంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మస్తాన్ వల్లి గైర్ హాజరు పై గతంలో సస్పెండ్ చేశారని. ఈ విషయంపై మస్తాన్ వల్లి ని విచారణ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఎంఈఓ రామకృష్ణుడు. ఉపాధ్యాయులు ఎంఆర్పి గోవర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా

యోగా శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : స్థానిక మహిళా శక్తి కేంద్రం నందు అంగన్వాడి వర్కర్లు, మెప్మా పరిధిలో ఉన్నటువంటి మహిళా సంఘాలకు యోగా శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టెప్ సీఈఓ సాయి గ్రేస్ మాట్లాడుతూ మహిళలు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఎదగటానికి యోగా చాలా ఉపయోగపడుతుంది, కావున ప్రతి మహిళా యోగా తప్పకుండా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అథితిగా శ్రీ లక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు మహిళా సాధికారిత అధికారి మాట్లాడుతూ మన శరీరం, శరీరంలో జరిగే మార్పులను కొన్ని సిగ్నల్స్ ద్వారా మనకు కొన్ని అలెర్ట్ ను ఇస్తుందని అది గమనించి వెంటనే చర్యలు తీసుకుంటే చాలా వరకు రుగ్మతలను నివారించవచ్చునని తెలియజేశారు. మహిళ పని చేసే చోట కావచ్చు ఇంట్లో పనుల వచ్చు కానీ చాలా వరకు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి

విశాలాంధ్ర–రాయచోటి: సమాజంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉమెన్ పోలీసులకు, మహిళా పోలీసులకు కళాశాల విద్యార్థినిలకు పోలీసు అధికారులు మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) యం.వెంకటాద్రి మాట్లాడుతూ మహిళలకు డిజిటల్ భద్రత అవసరం సోషల్ మీడియాలో గోప్యతను రక్షించడం. ఆత్మరక్షణ అవసరం ఒక ఎంపిక కాదు. నాయకత్వంలో ఉన్న మహిళలు సవాళ్లను అన్వేషించండి. నాయకత్వంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సూచించారు. సెమినార్ లో పాల్గొన్న మహిళలను ఎంపిక చేసి, మహిళలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను, మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం రోజున అందజేయడం జరుగుతుందని అన్నారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసుల సహాయం కొరకు, డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయడం. సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించడం. మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181కి కాల్ చేయవచ్చును. మహిళలకు అవగా హన కార్యక్రమాలు ఈనెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహిళా భద్రతలో అన్నమయ్య జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ.విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో ఎప్పుడూ ముందుంటారని, ఇలాంటి కార్యక్రమాల వల్ల సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఐ.రవిశంకర్ రెడ్డి, రాయచోటి పట్టణ ఎస్ఐ బి.శ్రీనివాస్ నాయక్, శ్రీ సాయి కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల బృందం, ప్రొఫెసర్లు, మేధావులు, ఉమెన్ పోలీసులు, మహిళా పోలీసులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

రెన్యువల్స్‌కు బ్యాంకుల తిరకాసు !

అసలు రుణం చెల్లించలేక రైతుల అవస్థలు -గతంలో వడ్డీతో సరి బ్యాంకర్ల నిర్ణయంతో తంటాలు -ప్రజా ప్రతినిధులు స్పందించాలి

విశాలాంధ్ర–యర్రగుంట్ల : వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ కర్షకులకు బాసటగా బ్యాంకులు నిలవాలని ప్రతిఏడు రాష్ట్ర ముఖ్యమంత్రులు బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించడం అందరికి తెలిసిన విషయమే. రైతన్నలకు సంబంధించి వారి పొలాల పట్టాదారు పాసుపుస్తకాల నకళ్ల ద్వారా బంగారంపై రుణాలు ఇస్తున్న సంగతి విదితమే. ఈ ప్రక్రియ ఇప్పటి వరకు సజావుగా సాగింది. ఆ మేరకు రైతులు బ్యాంకుల ద్వారా బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణ మొత్తాలకు సంబంధించి నిర్దిష్ట కాల వ్యవధిలో వడ్డీ చెల్లిస్తే బ్యాంకు అధికారులు ఆ మొత్తాలను రెన్యువల్ చేసేవారు. కానీ తాజాగా బ్యాంకులు తీసుకున్న నిర్ణయంతో రైతన్నల పరిస్థితి తలకిందులైంది. తీసుకున్న రుణ మొత్తాన్ని వడ్డీతో సహ పూర్తిగా చెల్లిస్తేనే తిరిగి రుణం మంజూరు చేస్తామని బ్యాంకు అధికారులు తేల్చిచెబుతుండడంతో కర్షకులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రకృతివైపరీత్యాల కారణంగా పంట దిగుబడి తగ్గి వాటికి గిట్టుబాటు ధర లభించక రైతుల పరిస్థితి దీనంగా ఉంది. ఇలాంటి తరుణంలో బ్యాంకులు అసలు, వడ్డీ చెల్లించాల్సిందేనంటూ కొత్త నిర్ణయాలు తీసుకురావడం గోరుచుట్టుపై రోకలిపోటులా మారింది. నిజానికి బ్యాంకులకు సంబంధించిన వడ్డీలు కూడా చెల్లించలేని దీన స్థితిలో రైతాంగం ఉంది. ఇలాంటి సమయంలో వారిని ఆదుకోవాల్సిన బ్యాంకులు కొత్త నిర్ణయాలతో వారిని కష్టాల కడలిలోకి తోసివేయడం ఏ మేరకు సబబో ఉన్నతాధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వీరపునాయునిపల్లె మండలానికి చెందిన ఓ రైతు ఎర్రగుంట్లలోని ఎస్‌బిఐ ప్రధాన బ్యాంకుకు వెళ్లి వడ్డీ చెల్లించి తీసుకున్న రుణ మొత్తాన్ని రెన్యువల్ చేయించుకునేందుకు ప్రయత్నించడం జరిగింది. అయితే సదరు అధికారులు కొత్త నిర్ణయం మేరకు అసలు, వడ్డీ రెండు చెల్లిస్తే తిరిగి రుణంమంజూరు చేస్తామని తేల్చిచెప్పడంతో సదరు రైతు లబోదిబోమన్నాడు. తాను వడ్డీ చెల్లించేందుకు అవసరమైన మొత్తాన్ని సేకరించుకునేందుకు ఆరు నెలల సమయం పట్టిందని అసలు చెల్లించాలంటే తన వలన కాదని కన్నీటి పర్యంతం కావడం రైతుల దీనస్థితికి అద్దం పడుతోంది.

ప్రజా ప్రతినిధులు స్పందించాలి

బ్యాంకులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం నెలకొన్న ఈ వ్యవహారంపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులు స్పందించి బ్యాంకుల ఉన్నతాధికారులతో చర్చించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆ దిశగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు ప్రయత్నిస్తే ఫలితం ఉంటుంది. లేనిపక్షంలో వ్యవసాయ రంగం మరింత క్షీణ దశకు చేరుకుంటుందని చెప్పక తప్పదు.

మారని తంతు..

ఎన్ ఎం సి నిబంధనలను తుంగలో తొక్కిన హౌస్ సర్జన్లు

విశాలాంధ్ర:-కడప: కడప నగర శివార్లోని ప్రభుత్వ వైద్య శాల రిమ్స్ నందు పనిచేస్తున్న హౌస్ సర్జన్లు సరైన శిక్షణ లేకుండా పూర్తి వైద్యులుగా గుర్తించడం సరికాదని ప్రభుత్వ మానసిక వైద్య శాల (ఐఎంహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. వెంకట్రాముడు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ హౌస్ సర్జన్లు వారి సంవత్సర కాలంలో రెండు వారాలు మానసిక వైద్య విభాగంలో పనిచేసి అనుభవం గడించడం నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి)నిబంధనల ప్రకారం తప్పనిసరి.కాని ఈ మార్గదర్శకాలను తుంగలో తొక్కి అసలు వారిని మానసిక విభాగం వైపు కన్నె త్తైనా చూడకుండా గత నాలుగు సంవత్సరాలుగా ఎం బి బిఎస్ అభ్యసించే వారికి వైద్య పట్టాలు ఇవ్వడం జరుగుతుంది. సరైన శిక్షణ లేకుండా వారిని పూర్తి వైద్యులుగా మెడికల్ కౌన్సిల్ గుర్తించడం జరుగుతుంది. మానసిక సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో ఈ విలక్ష ప్రమాకరమైన హెచ్చరికని పేర్కొన్నారు.ఈ మానసిక సమస్యలపై పూర్తి అవగాహన లేకపోవడంతో త్వరగా మానసిక జబ్బులను గుర్తించే నైపుణ్యం కోల్పోతున్నారు. మానసిక సమస్యల తీవ్రత,వైద్యంపై భవిష్యత్తు తరాలకు నష్టం చేకూర్చేలా ఉన్నదని పేర్కొన్నారు.

ఉచితంగా అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం ప్రాథమిక పాఠశాలలో 56 మందికి జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.మౌనిక మాట్లాడుతూ మంచి పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు ఏ సీజన్ లో అందుబాటులో ఉండే పండ్లు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఉచితంగా అందించే భోజనముతో పాటు ప్రతి రోజు ఇచ్చే గుడ్డుతో పాటు రాగి గంజి, చిక్కీ లు తీసుకోవడం వలన ఆరోగ్యపుష్టి కలుగుతుందని అన్నారు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభిస్తాయని తెలిపారు. రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఈ స్కూల్ లో సుమారు 10 శాతం మందికి దృష్టి లోపం ఉందని కావున ప్రతి ఒక్కరు కూడ మౌనిక మేడం చెప్పినట్లు పిల్లలు పాటిస్తే, అలాగే మేనరికం వివాహాలు చేసుకోకుండా అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఓ శ్రీదేవి, ఏఎన్ఎం లు విజయ కుమారి, రాధ , ఆశా లక్ష్మి పాల్గొన్నారు.

యోగా శిక్షణా కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి) ఆ ఒత్తిడిని నివారించాలి అంటే యోగా చాలా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యోగానిపుణులు డాక్టర్ ఆర్ రంగనాథరెడ్డి మాట్లాడుతూ "యోగ".... భారతీయ సంస్కృతిలో భాగమైన ఒక ప్రక్రియ అని, ప్రపంచానికి భారత్ ఇచ్చిన కానుక యోగ అని, మానవుల దేహాన్ని, మనసును సంతులనం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చేది యోగ అని వేలాది సంవత్సరాలుగా నిరూపితమవుతూనే ఉందని. అందుకే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అన్ని వర్గాల ప్రజలు యోగాను ఆచరిస్తున్నారని అన్నారు. ఆధునిక జీవన శైలి కారణంగా ఎదురవుతున్న అనేక రుగ్మతలను నివారించగలిగే శక్తి, స్వస్థత కలిగించే శక్తి యోగాకు ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళల్లో మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి యోగా చక్కటి సాధన అని అన్నారు అనంతరం మహిళల చేత యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ధ్యానం తదితర యోగ ప్రక్రియలను సాధన చేయిస్తూ వాటి ప్రయోజనాలను మరియు వాటి వెనకున్న శాస్త్రీయ దృక్పథాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కడప పాత బస్టాండ్ లోని మేము సైతం సేవా సంస్థ ఏర్పాటు చేసిన మెగా చలివేంద్రం ప్రారంభోత్సవానికి వన్ టౌన్ ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి హాజరై చలివేంద్రం ప్రారంభోత్సవం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మజ్జిగ, మంచినీరు, పంపిణీ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మేము సైతం సేవా సంస్థ వారు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ యొక్క చలివేంద్రాన్ని నడుపుతూ ప్రజలకు సేవ చేయడం చాలా అభినందనీయం అని తెలిపారు. ఇవే కాకుండా ఈ సంస్థ సభ్యులు కడప నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అనాథ శవాల అంత్యక్రియలు చేయడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ఈయొక్క విశిష్ట సేవలకు గాను పేరుపేరునా మేము సైతం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాము, అయ్యవారయ్య, కిషోర్, రామరాజు, శివరాం,టీటీడీ రాజేష్, షామియానా సురేష్,అడ్వకేట్ నరసింహ,రామలోకం, గురవయ్య,సంపత్, సుధీర్ కుమార్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో పట్టణ ఆరోగ్య కేంద్రం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ప్రముఖ గైనకాలజి స్ట్ వల్లంకొండు అనూష పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మగవారికి తీసిపోకుండా ముందు ఉండాలన్నారు. అలాగే మహిళలు ముఖ్యంగా వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. మహిళా గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. వైద్యధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు మాట్లాడుతూ మహిళల పట్ల చిన్నచూపు చూడకూడదని సమాజంలో ఆడ మగ సమానం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు అన్నారు. పీసిపీఎన్ డీటీ యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. పుట్టే బిడ్డ ఆడ, మగ అని అడగడం చెప్పడం చట్టరీత్యా నేరం అన్నారు. అనంతరం డాక్టర్స్ ను సిర్ఫ్ ద్వారా మెమెంటో ద్వారా సన్మానించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ కార్యదర్శి ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగభవాని మరియు వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆధార్ నమోదు పెంచాలి

- జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో ఆధార్ నమోదు శాతం పెంచేందుకు అధికారులు అందరూ సమన్వయంగా కృషి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ అధ్యక్షతన జిల్లాస్థాయి ఆధార్ సమీకరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ స్టేట్ రీజనల్ కార్యాలయ సహాయ మేనేజర్ కే.దామోదర్ జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతి, 0-5 పిల్లల నమోదు, మొబైల్ బయోమెట్రిక్ యూనిట్లు, నమోదు సందర్భంగా తిరస్కరణకు గురవుతున్న అంశాలు, సాంకేతిక సమస్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో సచివాలయాలు, పోస్ట్ ఆఫీస్ లు, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, ఇతరత్రా మొత్తంగా 212 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో కెవి పల్లి, తంబళ్లపల్లి, వీరబల్లిలలో ఆధార్ కేంద్రాలు లేవని, అక్కడ కేంద్రాల ఏర్పాటుకు బ్యాంకులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, డీఈవో సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ ఇంచార్జి అధికారి రమాదేవి, ఎల్ డిఎం ఆంజనేయులు, జిఎస్డబ్ల్యూఎస్ అధికారులు, వివిధ బ్యాంకర్లు, పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపల్లి, లింగంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-సిద్దవటం : మండలం టక్కోలు రైతు సేవా కేంద్రం పరిధిలో ఖాజీపల్లి మరియు లింగంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చినట్లు మండల వ్యవసాయా దికారి రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం వేళలో క్షేత్ర సందర్శన, తదుపరి గ్రామ సభ నిర్వహించి ప్రొద్దు తిరుగుడు, నువ్వులు, వేరుశనగ పంటలో సస్య రక్షణ చర్యలు సకాలంలో తీసుకోవాలని తెలిపారు. తదుపరి టక్కోలు రైతు సేవా కేంద్రంలో ఏపీసిఎన్ఎఫ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు గురించి ప్రతి రైతుకు వివరించాలని చెప్పడం జరిగిందన్నారు. సిబ్బంది అందరూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించామన్నారు. జింక్ లోప నివారణకు చిలేటెడ్ జింక్ 2గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే చౌడు భూములు యాజమాన్యం, సాగునీటి పరీక్ష ప్రాధాన్యత వివరించటం జరిగిందన్నారు. వరిలో ఆకుముడత, కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు గురించి వివరించామన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించండి, పొటాష్ ఎరువు ను కూడా వేయాలని తెలిపామన్నారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మళ్ల సాయి కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల కు సంబంధించి బడ్జెట్లో సక్రమంగా నిధులు కేటాయించకపోవడం దారుణమని తల్లికి వందనం పేరుతో రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వందని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మళ్ల సాయికుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం చెన్నూరు లో విలేకరుల మాట్లాడుతూ, ఎన్నికలలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు అనేక కల్లబొల్లి మాటలు చెబుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం డీఎస్సీ మీదనే చేస్తామని, అదేవిధంగా ఎంతమంది విద్యార్థులు కుటుంబంలో ఉండి బడికి వెళితే ఒక్కొక్క విద్యార్థికి15 వేల రూపాయలు చొప్పున అమ్మకు వందనం పేరిట అంతమందికి విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, నెలకు 500 రూపాయల చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు వంటి హామీలన్నీ ఏమయ్యాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అబద్ధాలకు హద్దే లేకుండా నోటికి వచ్చిన విధంగా హామీలను ఇచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నిధులు లేవనడం ప్రభుత్వ తీరుపై ఆయన ఎండ కట్టారు. అనుభవం గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపద సృష్టిస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పదంలో పయనింప చేస్తాం, రాష్ట్రానికి దిశా నిర్దేశం తామేనని ఎంతో నమ్మబలికి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అనడం ఎంతవరకు సబబు అని ఆయన అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో ఎలాంటి సమూల మార్పులు జరిగాయో రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసని ఆయన అన్నారు. అలాంటి విద్యా వ్యవస్థను నేడు బలహీనపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూస్తుంటే బాధేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేని బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగిందని కూటమి ప్రభుత్వం చెప్పడం ఆశాశ్వతంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో సూపర్ సిక్స్ పథకాలలో ఏ ఒక్క పథకం అమలు చేయకపోగా ప్రజల నెత్తిన కరెంటు చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్లో అన్ని శాఖలకు నిధులు కేటాయించినప్పటికీ, ఎంతవరకు కోతలు ఉంటాయో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాబోవు రోజులలో ప్రజలపై అధిక పన్నుల భారం పడక తప్పదని ఆయన అన్నారు. ఈ పథకాలన్నీ కూడా మార్గదర్శకాల పేరుతో హడావిడి చేయడం తప్ప 2024 -25 సంవత్సరానికి సంబంధించి కూటమి ప్రభుత్వం విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసగించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటిపారుదల సంస్థ
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయము, అన్నమయ్య విభాగము

షార్టు టెండరు ప్రకటన

టెండరు ప్రకటన నెం. 02/కే.ఆర్.ఐ.సి/ అన్నమయ్య /2024-25. తేది:04.03.2025

అన్నమయ్య జిల్లా యందు 24.50 లక్షలు అంచనా విలువగల వివిధ గ్రాంట్ క్రింద మంజూరు అయిన 01 పనులకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్ షెడ్యూలు దరఖాస్తు చివరి తేది: 10.03.2025
టెండర్ స్వీకరణకు చివరి తేది: 15.03.2025 మ. 3.30గ. వరకు

మిగతా వివరములకు కార్యాలయ పనివేళయందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

కార్యనిర్వాహక ఇంజనీర్

సాధక్ ను పరామర్శించిన పాత బస్టాండు మసీదు ప్రెసిడెంట్

విశాలాంధ్ర-రాజంపేట: ఇటీవల రాజంపేట జోలీ బజార్ సమీపంలో బస్సు యాక్సిడెంట్ నందు గాయపడి కడప రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన హమాలి షేక్ సాదక్ ను మంగళవారం రాజంపేట పాత బస్టాండు మసీదు ప్రెసిడెంట్ సయ్యద్ గౌస్ బాషా పరామర్శించారు. యాక్సిడెంట్ ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ఎడమ చేయి విరగడంతో రెండు సర్జరీలు చేసినట్లు సాదిక్ తెలిపారు. నడవలేకపోతున్నానే శరీరంలో శక్తి క్షీణించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సాదక్ ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకున్న మసీదు ప్రెసిడెంట్ 25 కేజీల సోనామసూర బియ్యం ప్యాకెట్, ఒక కేజీ కంది బేడలు,ఒక కేజీ గోధుమపిండి, ఒక కేజీ చక్కెర ,ఒక లీటర్ పామాయిల్ ఒక కేజీ సేమియాలు ,తదితర వస్తువులతో పాటు భార్యాభర్తలకు నూతన బట్టలను అందజేశారు. త్వరగా కోలుకోవాలని అల్లా ను ప్రార్థిస్తున్నానని దేవుడు సహాయం చేస్తాడని ధైర్యంగా ఉండమని సాదక్ కు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు ఈనాయతుల్లా, కరీం. మోసిన్ ఖాన్, స్థానిక అడ్వకేట్ ముజఫర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతర విజయవంతం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం గంగమ్మజాతర అత్యంత ఘనంగా, విజయవంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు మండల నాయకులు మదన్మోహన్ ల సహకారం మరువలేనిదని అనంతపురం గంగమ్మ గుడి ఈవో శ్రీనివాసులు, పూజారి దినేష్ కుమార్ లు, పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గంగమ్మ గుడి ఈవో శ్రీనివాసులు, పూజారి దినేష్ కుమార్ లు టిడిపి నాయకులు మౌర్యరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగమ్మ గుడి ఈవో శ్రీనివాసులు, పూజారి దినేష్ కుమార్ లు మాట్లాడుతూ.... గతంలో ఎన్నడూ జరగని విధంగా అనంతపురం గంగమ్మ జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలలో మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు విశేష సంఖ్యలో హాజరై గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మంచినీరు, భోజన సదుపాయాల కల్పనలో టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ల సహకారం ఎన్నటికీ మరువలేనిదన్నారు. రాబోయే రోజులలో గంగమ్మ జాతర మరింత ఘనంగా నిర్వహించేందుకు వీరి సహకారం ఎంతో అవసరమని వారు తెలిపారు.

అనధికార ఆక్రమణ స్థలాల్లో నిర్మించుకున్న నివాస గృహాలను క్రమబద్ధీకరించుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణ పరిధిలోని అనధికార ఆక్రమణ స్థలాల్లో నివాస గృహాలు నిర్మించుకున్న వారు అందులో నివాసం ఉన్నవారు అర్హత కలిగిన వారు క్రమబద్ధీకరించుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి రిక్షా కాలనీలో పర్యటించి తెలియజేశారు. క్రమబద్ధీకరణకు 15- 10 -2019 నాటికి అనధికారాక్రమణ స్థలంలో నివాస గృహం నిర్మించి నివసిస్తూ ఉండాలి కుటుంబ మహిళా మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హురాలని లబ్ధిదారుల కుటుంబం లో ఏ సభ్యుడైన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ మునుపటి గృహ నిర్మాణంలోనూ కవర్ చేయబడి ఉండకూడదని కుటుంబానికి రాష్ట్రంలో ఎక్కడ సొంత ఇల్లు కానీ స్థలం కానీ ఉండకూడదని ఈ పథకం కింద ఎవరైనా వారి కేటాయింపు ఉత్తర్వులను పొందినట్లయితే అటువంటి లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాస యూనిట్ను విక్రయించినప్పటికీ ఇంటి స్థలం కేటాయింపునకు అర్హులు కాదు 300 సదరపు గజాలకు పై పడినివాస గృహాలకు బేసిక్ వ్యాల్యూ ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమామిళ్ల పట్టణంలోని మెయిన్ బజార్లో రోడ్డు డివైడర్లు ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా పరిశుభ్రపరచినట్లు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు.. ఇరువైపులా ఉన్న షాపుల యజమానులు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను డివైడర్లలో వేయరాదని సూచించారు. అవి వేయడం ద్వారా కలుషితమై అనారోగ్యాలకు దారితీస్తుందని ఆయన పేర్కొన్నారు. చెట్లను నాటినప్పుడు చెట్ల పెరుగుదల తగ్గిపోతున్నారు.. పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధి తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పట్టణంలో ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ డిమాండ్

విశాలాంధ్ర-రాజంపేట: ఆటో డ్రైవర్స్ మోటార్ కార్మికులకు ప్రభుత్వం వాహన మిత్ర వెంటనే 15000 ఇవ్వాలని జీవో నెంబర్ 21 మరియు 31 రద్దు చేయాలని అన్నమయ్య జిల్లా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ సికిందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రాజంపేట బైపాస్ రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో వర్కర్స్ ఫెడరేషన్ అనుబంధ ఏఐటీయూసీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు వస్తే ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని భారీగా జరిమానాలు పెంచే జీవో నెంబర్ 21 మరియు 31ని రద్దు చేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు. అంతే కాకుండా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని డీజిల్ పెట్రోల్ తగ్గిస్తామని చెప్పారని ఇప్పటికి 9 నెలలు సమయం అవుతున్న ఎన్నికల హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రవేట్ ఫైనాన్సర్లు చేస్తున్న అధికి వడ్డీలు వడ్డీలు

రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా నియోజకవర్గ జమాల్, సుబ్రహ్మణ్యం ఆటో వర్కర్స్ యూనియన్ నాగేశ్వరావు, సురేష్. దస్తగిరి. రమణ. మల్లీ. సాయి, పవన్. వెంకటేష్. పెంచలయ్య. సలాం. పద్మభూషణం. మస్తాన్. గోవిందా. శివ నారాయణ. ప్రసాద్. వంశి. ప్రసాద్ నాయక్. శీను. గణేష్. మహేష్. వంశి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు తప్పకుండా న్యాయం చేస్తాం

విశాలాంధ్ర -బద్వేలు: మున్సిపాలిటీ పరిధి లోని సి కొత్తపల్లి వద్ద భాకరాపేట వద్ద సిపిఐ కాలనీలా వాసులు 12 రోజులుగా ఇంటి పట్టాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సమక్షంలో బద్వేలు తాసిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి ఈ ప్రాంతంలోనే పట్టాలు మంజూరు చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. దీక్షలో కూర్చున్న వారికి ఎమ్మార్వో నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపచేశారు. ఈ సందర్భం గా జిల్లా కార్యదర్శి గాలిచంద్ర మాట్లాడుతూ పేదలు ఎక్కడైతే గుడిసెలు వేసుకున్నారో అదే ప్రాంతంలో పట్టాలు ఇస్తామని ఎమ్మార్వో హామీ ఇవ్వడం శుభ పరిణామం అని అదేవిధంగా చుట్టుపక్కల అక్రమనకు గురైన ప్రభుత్వ భూములను కూడా స్వాధీ న పరుచుకోవాలని లేని పక్షంలో దశలవారీ ఉద్యమాలతో ఆందోళ నలు తప్పదని తెలుపుగా తప్పకుండా కబ్జాకు గురైన ప్రభుత్వం భూములను స్వాధీనం పరుచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ జిల్లా సమితి సభ్యులు పట్టణ కార్యదర్శి పెద్దులపల్లె బాలు పడగ వెంకటరమణ బద్వేల్ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేలు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివిద్దాం -ఆడపిల్లలను రక్షిద్దాం

విశాలాంధ్ర-బద్వేలు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టి గారి పల్లి నందు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఆశ సమావేశము జరపడమైనది. ఈ సమావేశం లో డాక్టర్ జె.వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ 3 మార్చి 2025నుండి 8 మార్చి 2025 తారీకు వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు జరుపుకోవాలని ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది. ఈ వారోత్సవాల్లో మహిళలు ముఖ్యంగా స్త్రీలు మానసికంగా శారీరకంగా ఎటువంటి పోషకాహారము లోపాలు లేకుండా ఆరోగ్యం పైన శ్రద్ధ వహించాలని, అదేవిధంగా దేశంలోనూ రాష్ట్రంలోనూ బాలికల నిష్పత్తి తగ్గుతున్నందువలన రాష్ట్ర ప్రభుత్వము భారత ప్రభుత్వం వారు బాలికల యొక్క ప్రోత్సాహకాలను గురించి ఆడపిల్లను- రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం,బాల్య వివాహలను అరికట్టాలి,పూర్వస్థకు లింగ నిర్ధారణ జరగకుండా హాస్పటల్ పై నిఘా ఉంచాలని,ఆడపిల్లలను ఎదిగినిద్దాం- ఆడపిల్లను చదివిద్దాం, బాల్య వివాహాలను అరికట్టాలనే నినాదంతో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె పరిధిలో ర్యాలీలు సమావేశాలు జరపడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి మరియు హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏ.ఎన్.ఎం ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

ఖిల్లా మసీదు అక్రమ కట్టడాలు ఆపాలి

రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన

విశాలాంధ్ర-చెన్నూరు: స్థానిక ట్రంకు రోడ్డులోని ఖిల్లా మసీదు ఆవరణంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే ఆపాలని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. మంగళవారం హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ పక్కనగల పార్కులో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి దాదాపు 1000 మంది పైగా సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో మసీదు అక్రమ కట్టడాల వల్ల జన జీవనానికి, హిందూ ఆలయాల వేడుకలకు కలిగే ఇబ్బందుల గురించి సమావేశంలో చర్చించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం వద్దకు వెళ్లి మసీదు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళనకు దిగారు. మసీదు అక్రమ కట్టడాల వల్ల ప్రధాన రహదారిలో ట్రాఫిక్ అంతరాయాలు తరచూ జరుగుతుంటాయని, అలాగే మసీదు తూర్పు భాగంలోని ఉత్తర దిశగా నిర్మిస్తున్న కట్టడాల వల్ల హిందూ దేవతామూర్తుల గ్రామోత్సవాలకు ఆటంకాలు ఎదురవుతాయని, హిందూ ఆలయాల స్థలాలు అన్యకాంతం అయ్యాయని వీటిని వెంటనే రెవిన్యూ అధికారులు కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వాణిజ్య అవసరాల కోసం అక్రమ కట్టడాల నిర్మించడం సబబు కాదని వారన్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేవంటూ కట్టడాలు ఆపాలని పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ మసీదు కమిటీ సభ్యులు వాటిని తిరస్కరించి అక్రమ కట్టడాలు సాగిస్తున్నారన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దారు సరస్వతికి అందజేశారు. సమస్యలు ఆలకించిన తాసిల్దారు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి సమస్యలను తీసుకుపోవడం జరిగిందని ఇరు వర్గాల వారిని ఐదు మంది సభ్యులతో గ్రామ పెద్దలను చర్చల కోసం కలెక్టర్ వద్దకు వెళ్లారు. గంగమ్మ గుడి వద్ద కొలతలు రేపించి క్లియర్ చేయిస్తామని అలాగే అనుమతులు లేని కట్టడాలు ఆపాలని కలెక్టర్ చెప్పినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, డిటిసి డిఎస్పి అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. ఈ ఆందోళనలో అధిక సంఖ్యలో హిందూ ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ని కలిసి పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ కోరారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక విధాలుగా నిధులను మంజూరు చేస్తుందన్నారు. వాటిని శరవేగంగా ఖర్చు పెట్టడం వలన విద్యార్థులకు మేలు చేకూరుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో, పోలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కాలేజీలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు కావాల్సిన నిధులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లలో మౌలిక వసతులకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బిల్లా నవీన్, భరత్, అమృత్, ఆసిఫ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

గోపూజతో విగ్రహ ప్రతిష్టకు అంకురం

ప్రధాన దేవతా కలశస్థాపన పూర్తి-రేపు శివపార్వతుల కళ్యాణం

శ్రీ అంకమ్మతల్లి ప్రతిష్టకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నడిఊరిలో నూతనంగా పునఃనిర్మించిన శ్రీ మహాఅంకమ్మ తల్లి (పార్వతీ మాత) దేవస్థానంలో మంగళవారం ఉదయం గోపూజతో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. ప్రధాన దేవతా కలశస్థాపన, వాస్తు మండప ఆరాధన, యంత్రాలకు అభిషేకం, మూల మంత్ర జపం, జలాధివాసం పూజలను ప్రత్యేక వేద పండితులు పూర్తి చేశారు. బుధవారం ప్రాతఃకాల పూజ, చండీహోమాలతో పాటు ఉదయం 11గంటలకు శ్రీ అంకమ్మతల్లి గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. అమ్మవారు గ్రామోత్సవం ద్వారా భక్తులకు దర్శనం ఇస్తూ అభయం ఇవ్వనున్నారు. మంగళవారం జరిగిన విశేష పూజలకు భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు భక్తులకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చడంతో పాటు కార్యక్రమాల విజయవంతానికి కృషిచేస్తున్నారు.

కేంద్రీయ విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

విశాలాంధ్ర -రాజంపేట: కేంద్రీయ విద్యాలయంలోని సమస్యలను పరిష్కరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రుల వినతి మేరకు ఆయన మంగళవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది కొరత ఉన్నట్లు తల్లిదండ్రులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన సాయి లోకేష్ ఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ కమిషనర్ నిధి పాండేను చరవాణి ద్వారా సంప్రదించి సమస్యను మెయిల్ ద్వారా తెలియజేయగా త్వరలోనే ఉపాధ్యాయులను నియమించి సమస్యను పరిష్కరిస్తానని నిధి పాండే హామీ ఇచ్చారు. ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాఠశాలలోని 16 మంది బాలికలు జాతీయస్థాయికి ఎంపికై రాజస్థాన్ లో ఆడటం జరిగింది అని ఉపాధ్యాయ బృందం స్థాయిలోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వారికి శిక్షణ కొరకు సరైన ఆటస్థలం లేదని, కేంద్రీయ విద్యాలయ కు పక్కనే ఉన్న జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వారికి శిక్షణ కొరకు అనుమతి మంజూరు చేస్తే విద్యార్థినిలు జాతీయస్థాయిలో రాణించి పాఠశాలకు, రాజంపేట ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని కోరారు. వెంటనే స్పందించిన సాయి లోకేష్ ఆట స్థలం అనుమతి కొరకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు కృష్ణ యాదవ్, సుబ్బరాయుడు, రమణ, ప్రసాద్ రెడ్డి, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలించిన ముక్కా రూపానందరెడ్డి వ్యూహం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాపట్ల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముక్కా రూపానందరెడ్డి ఎన్నికల ప్రచారంలో చేపట్టిన వ్యూహం ఫలించింది.ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమీప ప్రత్యర్థి పిడిఎఫ్ బలపరిచిన సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పై ఘన విజయం సాధించడంలో ముక్కా రూపానందరెడ్డి కీలక పాత్ర పోషించారు. ఊహించని మెజారిటీని సాధించి పెట్టారు.ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు విద్యా వ్యవస్థలపై,రాజకీయ పరిణామాలపై పూర్తి పట్టు ఉందంటూ పట్టభద్రుల ఓటర్ల నివాసానికి వెళ్లి కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక కూటమి నాయకులతో, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేపట్టి స్థానిక ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చారు. కనీసం ముక్కా రూపానందరెడ్డి తనయులు సాయివికాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు కూడ రాకుండా ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం అహర్నిశలు శ్రమించారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యర్థి పార్టీల కుట్రలను తిప్పి కొట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఇచ్చిన మాట రూపానందరెడ్డి నిలబెట్టుకున్నారు. ముక్కా రూపానందరెడ్డి ముందు ప్రత్యర్థి పార్టీల పాచికలు పారలేదు.

ఉద్యోగులకిచ్చిన హామీలు ఏమయ్యాయి?

ఎస్టీయు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి, యు.సుబ్రమణ్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా తాత్సారం చేయడం తగదని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి. రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు. పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు కావస్తున్నా ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను ఒక్కటంటే ఒక్కటి పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. డిఏలు,బకాయిల చెల్లింపు,మధ్యంతరభృతి, పీఆర్సీ, సిపియస్ రద్దు తదితర అంశాలపై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అటకెక్కించడం సమంజసం కాదన్నారు. జీతాల నుండి మినహాయించుకుని పొదుపు చేసుకున్న జిపిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు, తుదిచెల్లింపులు సంవత్సరాల తరబడి చెల్లించకపోతే ఎలా అని ప్రశ్నించారు.పిల్లల పెళ్లిళ్ల కోసం,వైద్యఖర్చుల కోసం దాచుకున్న సొమ్మును చెల్లించకపోవడం దారుణమన్నారు పీఆర్సీ కమీషన్ ను నియమించి ముప్పై శాతం ఐఆర్ ను ప్రకటించాలని, పెండింగ్ లోన్లు,తుదిచెల్లింపులు, డిఎ పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెలాఖరు నుండి ఉద్యమ కార్యాచరణ చేపట్టక తప్పదన్నారు. పాఠశాలల పునర్వ్యవస్థీకరణలోని లోపాలను సరిచేసి,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేదిశగా చర్యలు చేపట్టాలని సంఘాలు, ఉపాధ్యాయులు నెత్తీనోరు కొట్టుకుంటుంటే ఉన్నతాధి కారులు ఏమాత్రం లెక్కచేయకుండా వారి ధోరణిలోనే చర్యలు చేపట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, జిల్లాకార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, పుల్లారెడ్డి, గురయ్య, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వాకా చంద్రశేఖర్, బి.సుబ్బారెడ్డి, కె.శ్రీనివాసులు, మూల రామక్రిష్ణారెడ్డి, నారాయణరెడ్డి, మండలశాఖల బాధ్యులు పుల్లయ్య, వెంకటరెడ్డి, వి.వి.నారాయణ, జయరామిరెడ్డి మరియు శివారెడ్డి, వెంకటసుబ్బయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలంలోని సన్న, చిన్నకారు రైతులకు ఎస్సీ,ఎస్టీ మరియు మహిళా రైతులకు ప్రాధాన్యత కల్పిస్తూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద వివిధ రకాల యంత్ర పరికరాలను సబ్సిడీ పై పంపిణీ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ పంటలో నమోదైన రైతులు ఐదు సంవత్సరముల నుండి ఎలాంటి సబ్సిడీ పొందని, రైతులు భూసార పరీక్ష చేయించుకున్న రైతులకు ఈ పథకం వర్తిస్తుంది అని తెలిపారు.ఈ పథకం కింద చేతి పంపులు,బ్యాటరీ స్ప్రే యర్లు, పవర్ స్ప్రేయర్లు రోటవేటర్లు పవర్వీడర్ లు గొర్రు గుంటక, విత్తన గొర్రు లాంటి ట్రాక్టరు పరికరాలను 50% సబ్సిడీ పైన రైతులకు అందిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

మహిళల భద్రత పోలీసుల బాధ్యత: ఏఎస్ఐ

విశాలాంధ్ర-సిద్ధవటం : మహిళల భద్రత పోలీసుల బాధ్యత అని ఏఎస్ఐ సుబ్బరామచంద్ర అన్నారు. మండలంలో చాముండేశ్వరి పేట వద్ద నున్న వాసవి ఫార్మసీ కళాశాలలో జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట సీఐ టి బాబు పర్యవేక్షణలో ఇంచార్జి ఎస్సై శివ ప్రసాద్ సూచనలతో అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు విద్యార్థినీ లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ మహిళల ఆత్మ రక్షణ కోసం పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని మహిళలు పని చేస్తున్న ప్రదేశాలలో ఏమైనా సమస్య ఉంటే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మహిళల యొక్క భద్రత, పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గాలివీడు:పట్టణంలో భిక్షాటన చేసుకునే గుర్తు తెలియని వ్యక్తి కడప రిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడని ఆచూకీ తెలిసిన వారు పోలీసులు దృష్టికి తీసుకురావాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా గాలివీడు పట్టణం గేటు పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేసుకుంటూ మతిస్థిమితం లేక వీధుల్లో తిరుగుతుండే వాడన్నారు.అయితే అనారోగ్యంతో రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్పష్టం చేశారు.మృతిడికి సంబంధించిన వారు గానీ బంధువులు గానీ గుర్తుపట్టిన వెంటనే గాలివీడు ఎస్సై 9121100556 సెల్ నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు.

ఆశా కార్యకర్తల

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి :ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆశా కార్యకర్తల పెండింగ్ సమస్యలను తక్షణం స్పందించి పరిష్కరించాలని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం శెట్టిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ అలవెన్సులు చెల్లించి ఆశా కార్యకర్తలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.సమాన పనికి సమవేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆశా యూనియన్ నాయకురాలు పి రత్నమ్మ, యశోదమ్మ,కుమారి, చంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుల గురుకుల విద్యాలయం నందు 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి,ఇంటర్ మొదటి సంవత్సరం చేరుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.ఉమా మహేశ్వర్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠంలోని అంబేద్కర్ గురుకులం నందు ఐదో తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందుటకు ఆసక్తిగా ఉన్న విద్యార్థులు దరఖాస్తును ఆన్ లైన్ ద్వారా మార్చి ఆరవ తేదీ లోపు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం ఐదో తరగతికి మధ్యాహ్నం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వారు వివరించారు. పూర్తి వివరాలకు 8309399642 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

మఠం అభివృద్ధికి అందరు సహకరించండి

ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయ ముందు భాగాలున్న పురవీధుల్లో పాత దుకాణాలను తొలగించి వాటి స్థానాల్లో కొత్త రేకులు షెడ్లు నిర్మాణం చేపట్టేందుకు అంగళ్ళ యాజమాన్యాలు సహకరించాలని బ్రహ్మంగారి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారి పురవీధుల ఉన్న పాత రేకుల షెడ్లు తొలగించి ముందుకొచ్చిన అంగళ్లను వెనక్కి జరిపి కొత్త రేకుల షెడ్లు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని అంగళ్ళ యాజమాన్యాలు అందరూ సహకరించాలని అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి తోడ్పాటు కావాలని ఈనెల ఆరవ తేదీన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, కాంట్రాక్టర్, పూజ, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతపై అవగాహన తప్పనిసరి

ఆర్టీపీపీ ముఖ్య ఇంజనీర్ గౌరీపతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పరిశ్రమల్లో పనిచేసే ప్రతి ఒక్కరు భద్రతా నియమావళిని తప్పక పాటించడం ద్వారా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ఆర్టీపీపీ ముఖ్య ఇంజనీర్ గౌరీపతి పేర్కొన్నారు. జాతీయ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిశ్రమలో మంగళవారం ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా గౌరీపతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మార్చి 4వ తేదీన జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరు భద్రతపై అవగాహన పెంచుకోవడం, ఇందుకోసం వర్క్‌షాపులు, సెమినార్‌లు, ప్రచారాల ద్వారా భద్రతా చర్యలను అనుసరించాల్సి ఉందన్నారు. ప్రమాదాల నివారణకు ఇది ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో మేనేజర్ సిద్దయ్య, అసిస్టెంట్ సెక్రటరీ బాష, అసిస్టెంట్ కమాండర్ కృష్ణయ్య, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రమేష్, విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణ యాదవ్, ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీకి రు 300 వచ్చే విధంగా పనులు కల్పించాలి

పిడి వెంకటరత్నం

విశాలాంధ్ర - రామాపురం : ఉపాధి కూలి రు 300 వచ్చే విధంగా పనులు కల్పించాలని అన్నమయ్య జిల్లా డ్వామ పిడి వెంకటరత్నం అన్నారు. మండలంలోని రాచపల్లి నల్లగుట్ట పల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పశువుల షే డ్లును పశువుల నీటి కుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు కావలసిన వారికి పనులు కల్పించాలన్నారు. ప్రతి కూలికి రు 300 కూలివచ్చే విధంగా చూడాలన్నారు. రాచపల్లి గ్రామంలో పశువుల షెడ్లు ఫారం పాండ్లు నల్లగుట్ట పల్లె గ్రామంలో పశువుల నీటి కుంట లను పరిశీలించా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పెంచలయ్య ఈసీ శివయ్య టి ఏ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-కడప : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జియోన్ కళాశాల క్రీడా ప్రాంగణంలో మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు ప్రారంభించిన జిల్లా యన్ జి వో మహిళా విభాగం. ఆటల పోటీలు ను జిల్లా యన్ జి వో అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్,జిల్లా కార్యదర్శి డి. రవికుమార్,జియన్ ప్రిన్సిపాల్ రోడా మెర్సీ,యమ్ పి డి, తరుణ్ నగేష్,ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు..మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు నిర్మల జోతి, ఉమేన్ వింగ్ ఛైర్మెన్ శ్యాంతమ్మ కన్వీనర్ భారతి ఆధ్వర్యంలో మహిళలు షాట్ పుట్, జావిల్లిన్ త్రో,,డిస్కస్ త్రో,మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో మహిళా విభాగం నాయకులు..కృష్ణ కుమారి, ,జానకి,పద్మజ,లక్ష్మి,ప్రమీల జోతి,ఏ కె పద్మ, అరుణమ్మ, గాయిత్రి, చందన, సంగీత, స్వర్ణలత,రోజా, పద్మ, ప్రసన లత యన్ గౌరీ, శ్రేదేవి, బి శాంతి, మల్లేశ్వరి,యన్ జి వో నాయకులు నిత్యపూజయ్య, శ్రీనివాసులు,, సైలేశ్వర్ రెడ్డి, నాగార్జున, పద్మనాభం, మహిళా ఉద్యోగుల పాల్గొన్నారు.

మదనపల్లెను జిల్లాగా ప్రకటించి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి

అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి పట్టణంలో గడిచిన 25 ఏళ్లుగా పెండింగులో వున్న ఆటోనగరను పూర్తి చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కోరారు.సోమవారం జరిగిన బడ్జెట్ శాసనసభ సమావేశాల్లో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఆటో నగర్ విషయంలో ఏపిఐఐసి డిపార్ట్మెంటుకు ఆదేశాలు ఇవ్వాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.ఆటోనగరలో నెలకొన్న భూ సేకరణ కోర్టు కేసును పరిష్కారం చేయాలన్నారు.మదనపల్లిలో ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్నారు.ఇది నియోజకవర్గ ప్రజల చిర కాలం స్వప్నమని పేర్కొన్నారు.1860 నుండే మదనపల్లి పరిపాలన రాజధానిగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు.నేడు మదనపల్లి పట్టణంలో రెండు లక్షలు జనాభా కలిగి ఉందన్నారు.ఈ నేపథ్యంలో రోడ్లు విస్తరణ చాలా అవసరం ఉందని,కావున ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.మదనపల్లి నుండి రామసముద్రం మరియు నిమ్మనపల్లి మండల కేంద్రాలకు డబుల్ రోడ్డు చాలా అవసరం ఉందని మంజూరు చేయాలని కోరారు.మదనపల్లి పరిసర ప్రాంతాల్లో గల డికెటి భూములు పరిరక్షణకు ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.మదనపల్లికి ఇరువైపులా కర్ణాటక రాజధాని బెంగుళూరు,తమిళనాడు రాజధాని చెన్నై ఉందని ఈ నేపథ్యంలో మదనపల్లిలో వంద ఎకరాల్లో ఐటి ఖరిడార్ అభివృద్ధి చేసే దిశగా మంత్రి దృష్టి సారించాలని కోరడం జరిగింది.అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

రైతులు రైతు సేవా కేంద్రం నందు

పంట రిజిస్టర్ చేసుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం : పంట సాగుచేసిన ప్రతి రైతు సేవా కేంద్రంలో తమ పంట నమోదు చేసుకొని ఈకేవై చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని వై నాగమణి అన్నారు.మండలం లోని బండపల్లి. కుమ్మరపల్లి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది అని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన పంటలు వివరాలను గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రబీ సీజన్లో సాగుచేసిన పంటలకు రైతు మీసేవ కేంద్రంలో ఈకేవై నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రపంజని. రైతు సేవ సిబ్బంది. హరీష్. మంజుల.రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : శ్రీ గౌరీ దేవి బలిజ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన జమ్మలమడుగు పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం పట్టణ అధ్యక్షురాలు ఉషాదేవి అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బలిజ మహిళలు అన్ని రంగాల్లో అన్ని రంగాల్లో ముందు ఉండేలా, సంక్షేమం, అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహిళా కార్యదర్శులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు తెలిపారు. పది బలిజ మహిళ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అపర్ణ, కళ్యాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - రాజంపేట: ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని మన్నూరులో ఉన్నటువంటి నిరుపేద ముస్లిం కుటుంబాలకు మంగళవారం గగ్గుటూరి ఉత్తన్న మనవాళ్లు హుమాయున్, జావిద్ భాష సుమారు 150 కుటుంబాలకు రెండు లక్షల పైగా విలువచేసే 20 రకాల నిత్యవసర సరుకులను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు గత 20 సంవత్సరాల నుండి నిరంతర సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్న ఉద్దేశంతో తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కేశవ, వెండి గట్ల పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

గల్ఫర్ సేవలు వినియోగించుకోండి: చైర్ పర్సన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం పట్టణ ప్రజలు నగర పంచాయతీ వారిచే నిర్వహించబడుతున్న గల్ఫర్ సేవలను (సెప్టిక్ ట్యాంకు క్లీనర్) ఖచ్చితంగా వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మార్పురి మేరీ కోరారు. ప్రైవేటు వారు నిర్వహిస్తున్న గల్ఫర్ వాహనానికి ట్రిప్పుకు రూ.3వేలు వసూలు చేస్తున్నారని కానీ నగర పంచాయతీ ఆధ్వర్యంలోని గల్ఫర్ మిషన్‌కు కేవలం రూ.2వేలు మాత్రమే చెల్లించి వాహనాన్ని వినియోగించుకోవచ్చునని ఆమె కోరారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు అవసరం:ఎస్సై

విశాలాంధ్ర - మైలవరం : ఆన్లైన్ మోసాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని బూబుసానిపల్లె గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఉండటంతో ఆన్లైన్ లావాదేవీలపై సరియైన అవగాహన కలిగి ఉండాలని లేదంటే బ్యాంకు అకౌంట్ లో డబ్బులు మాయం అవుతాయని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై ఏకగ్రత పెంచుకోవాలని సూచించారు. ఎలక్ట్రికల్ మోటార్ వాహనాలపై అవగాహన ఉండాలని లేదంటే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోందన్ని పేర్కొన్నారు. ప్రస్తుతం మోటారు వాహనాల చట్టం ప్రకారం హెల్మెట్ లేకుంటే భారీ జరిమానా విధించడం జరుగుతుందని కాబట్టి వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.మైనర్ బాలురు వాహనాలు నడపకూడదని వారి తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. అనంతరం అక్కడే బస చేశారు.ఈ కార్యక్రమం లో ఎయస్ ఐ ఆంజనేయులు మాజీ సర్పంచ్ రామచంద్రుడు యాదవ్, మాజీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మ రక్షణ పై మహిళలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బద్వేలు : మహిళలపై జరుగుతున్న నేరా లను అరికట్టడానికి ఆత్మరక్షణ బలమైన మార్గమని బద్వేల్ సి.ఐ. రాజగోపాల్ అన్నారు . మంగళవారంరాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ కళాశాలలో జరిగిన ఆత్మరక్షణ పై మహిళలలో అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులలో అవగాహన కల్పించారు. మహిళలు వర్క్ ప్లేసుల్లో ఎదురవుతున్న హరాస్మెంట్ని ప్రతిఘటించాలని కోరారు. మహిళలు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్త వహించాలని బద్వేల్ ఎస్సై సత్యనారాయణ అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళల బాధ్యత వంటి విషయాల పైన విద్యార్థినులు నికిత షరూన్, సుజాత, అపర్ణ, సాయిని, నిహారిక, గ్రీష్మ, రిహానాభాను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాచపూడి నాగభూషణం విద్యా సంస్థల పరిపాలన అధికారి రాచపూడి సాయికృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ , డాక్టర్ అశోక్, బాల ఓబులేష్, కబీర్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్ : కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో జరుగుతున్న ఆశాడే సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై గత ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందం చేసుకున్న ఒప్పంద కాపీలను ఏడాది అయినప్పటికీ జీవోలను విడుదల చేయ లేదని తెలిపారు. ఆశా కార్యకర్తలు పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నప్పటికీ సెలవులు ఇవ్వడం లేదని తక్షణం సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు టిఏ, డిఏలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వితంతు పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఇల్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న టీబీ, కరోనా , లెప్రసీ అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జిఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంగా పదవోన్నత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీన ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పూర్తి చేసిన ఆశా కార్యకర్తలు మంగళగిరిలోని కమిషనర్ కార్యాలయం వద్ద ఏఎన్ఎం నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఎన్ఎం ఉద్యోగాలలో ఆశా కార్యకర్తలకు వయోపరిమితితో సంబంధం లేకుండా పదోన్నతి కల్పించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వం తక్షణం ఏఎన్ఎం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఏఎన్ఎం జిఎన్ఎం పూర్తి చేసిన ఆశా కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా, ఆశా యూనియన్ నగర నాయకులు నిర్మల, ప్రియదర్శిని, జమాల్ బి. వెంకటరత్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మేన్ల సేవలు అమోఘం

విశాలాంధ్ర-పులివెందుల: విద్యుత్ సంస్థలో పనిచేసే ప్రతి విద్యుత్ ఇన్స్పెక్టర్లు, లైన్మేన్ల సేవలు అమోఘమని ఆ సంస్థ ఎస్సి రమణ కొనియాడారు. పులివెందుల పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో మంగళవారం జాతీయ లైన్మెన్ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమణ మాట్లాడుతూ ఇలాంటి జాతీయ లైన్మెన్ దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణమన్నారు. విద్యుత్తులో పనిచేసే ప్రతి ఒక్క కార్మికుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగం చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టి తీసుకొని వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం విద్యుత్ నిర్వహణలో ఉన్న విద్యుత్ ఉద్యోగులకు అత్యంత సేవలకు పులివెందుల వెస్ట్, టౌన్ లో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, లైన్మెన్ అంజిలకు 2025 ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, ఏడిఈ గురు మోహన్ రెడ్డి, ఏడిఈ సుధాకర్ రెడ్డి, ఏడి నాగేంద్ర, ఏఈ జగదీష్ రెడ్డి,సబ్ ఇంజనీర్, లైనింగ్ ఇన్స్పెక్టర్ లైన్మెన్ ,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మేజర్ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న 115 మంది కార్మికులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి విడతగా నిత్యవసర సామగ్రి పంపిణీ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులకు బట్టల సోపులు, స్నానపు సోపులు, కొబ్బరి నూనె డబ్బాలు, గ్లౌజులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పీలేరు మేజర్ పంచాయతీ ఈ.ఓ వై.గురుమోహన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పురం రామ్మూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వై.గురుమోహన్ మాట్లాడుతూ, "కార్మికులు శుభ్రంగా ఉంటేనే పంచాయతీ శుభ్రంగా ఉంటుంది. పంచాయతీ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకం అన్నారు. వారి శ్రమకు తగ్గ గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉంది. పరిశుభ్రతతో పాటు, పంచాయతీ అభివృద్ధికి కార్మికులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ నౌషద్, వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ బీసీ రాష్ట్ర నాయకులు పురం రామ్మూర్తి, కంచు సూరి, సచివాలయ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం: సిఐ

విశాలాంధ్ర-వేంపల్లి: మానసిక ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని సిఐ సురేష్రెడ్డి అన్నారు. వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్లో మంగళవారం పలు కీలక అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయనతో పాటు ఎస్ఐ తిరుపాల్నాయక్, పోలీసులు హాజరయ్యారు. పోలీస్ అధికారులు క్రీడలు మరియు వ్యాయామం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని వివరించారు. విద్యార్థులు రోజు కనీసం కొన్ని నిమిషాలపాటు వ్యాయామం, క్రీడా కార్యక్రమాల్లో పాల్గొంటే మంచిది అని సూచించారు. ముఖ్యంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, మీ భవిష్యత్తును మెరుగుపరిచేందుకు క్రమశిక్షణతో చదవాలి. తల్లిదండ్రులు గర్వించేలా మంచి ప్రవర్తన మరియు విజయం సాధించాని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హైస్కూల్ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పరస్పర గౌరవం, చదువుపై దృష్టి పెడితే, వారు భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవచ్చన్నారు. అలాగే, పోలీస్ శాఖ విద్యార్థులకు ఇచ్చిన మార్గదర్శకాన్ని పాటించి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని సూచించారు.

బిందు సేద్యం పరికరాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- రామసముద్రం: బిందు సేద్య పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా మైక్రో ఇరిగేషన్ పిడి లక్ష్మీ ప్సన్న తెలిపారు మంగళవారం ఆమె రామసముద్రం మండలంలోని కాపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు స్థానికంగా రైతులు వినియోగిస్తున్న బిందు సేద్య పరికరాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 90% రైతుతో రైతులకు బిందు సేద్య పరికరాలను అందిస్తోందని తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు . కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

ఆటో కార్మికులకు వాహన మిత్ర వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర-మదనపల్లె: ఆటో డ్రైవర్స్ ఇతర మోటార్ కార్మికులకు ప్రభుత్వం వాహన మిత్ర వెంటనే 15000 ఇవ్వాలని జీవో నెంబర్ 21 మరియు 31 రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆర్ ఆర్ స్ట్రీట్ ఆటో స్టాండు వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, మస్తాన్, గంగులప్ప, మహబూబ్ భాషా, మస్తాన్ ఖాన్,జుబేర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ సునీల్ సస్పెన్షన్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం

బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు

విశాలాంధ్ర-మదనపల్లె: సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు అన్నారు.అనుమతి లేకుండా సునీల్ కుమార్ విదేశాలకు వెళ్లారనే కారణంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.పీవీ సునీల్ కుమార్ పూర్తిగా తన సొంత ఖర్చులతో, వ్యక్తిగత హోదాలో అమెరికాలో ఉంటున్న కుమారుడిని చూడటానికి వెళ్లారు. విదేశాలకు వెళ్లే హక్కు పూర్తి వ్యక్తిగత స్వేచ్ఛ అని భారత అత్యున్నత న్యాయస్థానం ఐపీఎస్ అధికారి సతీష్ చంద్ర వర్మ కేసులో ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది. మరి సుప్రీంకోర్టు యొక్క సూచనలను కూడా పాటించకుండా ఐపీఎస్ సునీల్ కుమార్ని సస్పెండ్ చేయడం కేవలం ప్రభుత్వ కుట్రగానే భావించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం నోటీసు జారీ చేసి ఆయన వివరణ కోరాలి. ఆయన ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే అప్పుడు తదుపరి చర్యలు తీసుకోవాలి. కానీ కూటమి ప్రభుత్వం ఈ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోలేదని తప్పుపట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాల అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. పివి సునీల్ కుమార్ తన ఉద్యోగ ధర్మం లో ఇంతవరకు ఒక్క మెమో కూడా తీసుకోలేని ఆఫీసర్ గా పేరు పొందాడన్నారు.

ముగిసిన పోలేరమ్మ జాతర

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని శెట్టివారిపల్లెలో గత రెండు రోజులుగా జరుగుతున్న పోలేరమ్మ జాతర మంగళవారం అసాధుని కథతో ముగిసింది. సద్దలకూడు నైవేద్యంతో జాతరకు అంకురార్పణ చేసిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ మధ్య భక్తులు విశేష పూజలు, అభిషేకాలు,చాందినీబండ్ల గ్రామోత్సవంతో నిండు తిరుణాలగా మారింది.మంగళవారం ఉదయం స్త్రీలు మకుమ్మడిగా మొక్కుల రూపంలో బోనాలను సమర్పించుకున్నారు. విద్యుత్ కాంతులతో అలంకరించిన చాందినీబండ్లు, కోలాటాలు, చక్కభజనలు,ఆర్కెస్ట్రా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

బాహుబలి బడ్జెట్ కాదు! మోసకారి బడ్జెట్

తులసి రెడ్డి, రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందని, జనాభా ప్రాతిపదికన కానీ వైశాల్య ప్రాతిపదికన కానీ 42% కేటాయించాల్సిన బడ్జెట్ లో 6 శాతం కేటాయించడం, ఇది మోసకారి బడ్జెట్ అని, మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తులసి రెడ్డి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు.మంగళవారం ప్రెస్ క్లబ్ నందు, రాష్ట్ర బడ్జెట్ - రాయలసీమ ఆకాంక్షలు అనే సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల బాహుబలి బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని, గత బడ్జెట్ తో పోల్చుకుంటే ఇది తక్కువే నన్నారు. ఈ రకమైన అర కొర బడ్జెట్ ద్వారా మరో 50 ఏళ్ల అయినా కూడా! రాయలసీమ ఏ ఒక్క ప్రాజెక్టు, ఏ ఒక్క పరిశ్రమ పూర్తి కాదని వారు అన్నారు. రాయలసీమ వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే కనీసం 40 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అలాంటిది కేవలము 11 వేల కోట్ల రూపాయలను రాష్ట్రమంతా కేటాయించడం ఎంతవరకు అభివృద్ధి చెందుతాయని వారి ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను నిలువున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఇలాంటి పిట్టలదొర బడ్జెట్లో ఎన్ని ప్రవేశపెట్టిన రాష్ట్రం అభివృద్ధి చెందాలని వారు ధ్వజమెత్తారు, కార్యక్రమంలో, రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాధర్, అక్బర్, ఆంజనేయులు, మున్నా, ఇలియాజ్, మక్బూల్ బాషా, సిద్ధరామయ్య, తస్లిం, లక్ష్మీదేవి, కడప జిల్లా నగర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర – పులివెందుల : గ్రామాలలోని సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా నిర్వహించారు. వల్లూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీపీ మల్లేశ్వరి అధ్యక్షతన, ఎంపీడీవో రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించారు. వేసవి కాలం ప్రారంభమైన వేళ గ్రామాలలో తాగునీటి ఎద్దడికి రాకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు సమావేశంలో ఎలాంటి చర్చ జరగలేదు. కేవలం మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ శాఖలో జరుగుతున్న అభివృద్ధి నివేదికలను చదివి మమా అనిపించారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమావేశం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల ఆశా వర్కర్ల సమావేశాన్ని ప్రభుత్వ వైద్య అధికారిని ఫర్హానా ఖానం మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల ఆశాడే ఉంటుందని ఇందులో భాగంగా డెలివరీ కేసెస్, కాన్పుల వివరాలు, బాలింతలు, గర్భవతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు,పౌష్టిక ఆహార లోపం లేకుండా గ్రామాలలో ఇంటింటికి తిరిగి అవగాహన పెంచాలన్నారు. షుగర్, బీపీతో పాటు క్యాన్సర్ స్కానింగ్ పాఠశాల విద్యార్థుల వివరాలను పూర్తి చేయాలన్నారు, టీబి ఉన్న రోగాలను గుర్తించి, హాస్పిటల్ కి వచ్చి మందులను వాడించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ నోడల్ అధికారి రాజేశ్వరి,హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ ప్రిన్సిపాల్ వైఖరి మార్చుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : రిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ నియంత వైఖరి మార్చుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. రిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖను బీఎస్సీ చదవడానికి అవకాశం అడిగితే విద్యార్థి సంఘాలు మెడికల్ కళాశాలలోకి రాకూడదని ప్రిన్సిపల్, అక్కడ పనిచేసే సిబ్బంది చెప్పడం సరికాదని అలాగే పనిచేసే డాక్టర్లకు సంఘాలు ఉండచ్చు, పీజీలకు సంఘాలు ఉండచ్చు, ఉద్యోగులకు సంఘాలు ఉండచ్చు, విద్యార్థులకు న్యాయం చేయమని చదువుకో వడానికి అవకాశం అడిగితే విద్యార్థి సంఘాలు ఉండకూడదా అని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలు మెడికల్ కళాశాలలోకి రాకూడదంటూ మాట్లాడతారా అన్నారు. ప్రిన్సిపల్ హోదాలో ఉండి విద్యార్థులకు న్యాయం చెయ్యలేని ప్రిన్సిపాల్ సురేఖ లక్షలకు లక్షలు జీతాలు మాత్రం తీసుకుంటారు కానీ విద్యార్థులకు న్యాయం చేయమని అడిగితే నాకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహరించడం సరికాదని ఆరోపించారు. ప్రిన్సిపాల్ సురేఖ ఇలాగే వ్యవహరిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిచంద్ర, నగర నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో ఐదవ తరగతి అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ సత్యవతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 6వ తేదీలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం విద్యార్థులు లేదా తల్లిదండ్రులు పాఠశాలను ప్రత్యక్షంగా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సత్యవతమ్మ కోరారు.

ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-రాయచోటి: ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని రాయచోటి తాలూకా యూనిట్ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. రాయచోటి పట్టణం ఎన్జీవో కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ యాదవ్, జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, కార్యదర్శి రవికుమార్, బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు జయ చంద్ర పర్యవేక్షణలో సమావేశం నిర్వహించి, అనంతరం తాలూకా యూనిట్ అధ్యక్షుడుగా వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారి దేవేంద్ర, అసోసియేట్ అధ్యక్షుడిగా మహదేవ, ఉపాధ్యక్షురాలుగా ప్రమీలమ్మ, మణికంఠ, వనజ, హరిప్రసాద్, రవిశంకర్, వెంకట శివారెడ్డి, జాయింట్ సెక్రెటరీగా ప్రతిభ కుమారి, వరలక్ష్మమ్మ, మహమ్మద్ ఆలీ, రఘునాథ నాయక్, రామకృష్ణ యాదవ్, అనసూయ దేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వాహనమిత్ర 15 వేలు వెంటనే ఇవ్వాలి

జి.ఓ 21, 31 రద్దు చేయాలి - డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్ : మంగళవారం ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కడప నగరంలోని ఆర్టిఓ ఆఫీస్ దగ్గర ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ మోటారు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర వెంటనే ఇవ్వాలని జి.ఓ.నెం.21 అండ్ 31 రద్దుచేయాలని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ మోటారు కార్మికులకు వాహనమిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని, భారీగా జరిమానాలు పెంచే జి.ఓ. నెం.21, 31 రద్దు చేస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామని, డీజిలు పెట్రోలు ధరలు తగ్గిస్తామని, టాటా మ్యాజిక్ వ్యాన్లు, జీపులు, కార్లకు గ్రీన్ ట్యాక్స్, లేబర్ ట్యాక్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, టోల్ గేట్ ఫీజులు తగ్గిస్తామని హామీ ఇచ్చి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను నమ్మించి మోసం చేశారు అన్నారు. ఆటో డ్రైవర్స్ మోటారు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకం కింద ఆటోలు, వ్యాన్లు, కార్లు, జీపులు, ప్రవేటు ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకొని మారుమూల గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ ప్రభుత్వాలకు కోట్లరూపాయలు పన్నులు చెల్లిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న డ్రైవర్లకు కంటి మీద కునుకు లేకుండా చేసే నూతన చట్టాలు, జి.ఓ.లను రద్దు చేసి డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డప్పుల కళాకారుల సంఘం కడప జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షులు పిచ్చినేని. సుబ్బరాయుడు. ఏపీ ఆటో డ్రైవర్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ కడప నగర అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, నారాయణ. నగర నాయకులు నాగిరెడ్డి, సుబ్బరాయుడు, అంకుశం, రెడ్డయ్య, శ్రీనివాసులు, శివశంకర్, ప్రతాప్, వెంకటసుబ్బయ్య,రమణయ్య, సాయి, రామాంజనేయులు, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

చేతిరాతలో తొండూరు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తొండూరు: తెలంగాణ రాజధాని హైదరాబాద్ అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ ఎం.డి. మీరాజ్ అహ్మద్ గారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన రాష్ట్రస్థాయి చేతిరాత పోటీల్లో కడప జిల్లా తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్ర స్థాయి చేతరాత పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనపరచి రాష్ట్ర స్థాయి హ్యాండ్ రైటింగ్‌లో ఇద్దరికి బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డులు లభించాయి. ఏడు మంది విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ సాధించిన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో అభినందించారు. హెడమాస్టర్ సుబ్బారెడ్డి, చేతిరాత నిపుణులు కృష్ణారెడ్డి, మల్లేశ్వర రెడ్డిచేతుల మీదుగా సర్టిఫికెట్లను విద్యార్థులకు అంద జేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

20 మంది మిట్స్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) ప్రతిష్టాత్మకమైన సీతా రామ్ జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద 20 మంది ఎం.సి.ఏ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. మెరిట్ ను దృష్టిలో ఉంచుకొని అర్హులైన విద్యార్థులను వారి విద్యా ప్రయాణంలో ఆదుకోవడానికి ఆర్థిక సహాయం ను అందించినట్లు ఆయన అన్నారు. విద్యార్థికి కనీసం రూ. 9,000 నుండి గరిష్టంగా రూ. 14,400 వరకు ఈ స్కాలర్షిప్ లు లభించాయని ఆయన అన్నారు.ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించినందుకు సీతా రామ్ జిందాల్ ఫౌండేషన్‌కు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేసారు మరియు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం లో స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి విజయవాడలో బిసివై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-వేంపల్లి: ఈ నెల ఆరవ తేదీన విజయవాడలో భారత చైతన్య యువజన (బీసివై) పార్టీ శిక్షణా తరగతులు జరుగుతాయని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి నిర్మల యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వేంపల్లెలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే బీసివై పార్టీ శిక్షణ తరగతులకు పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ హాజరవుతారని అన్నారు. నూతన కమిటీకూ ఏర్పాటు చేస్తారన్నారు. బీసీవై యువదళం.. యువనిక విప్లవం రాజకీయాల్లో యువ నవ నాయకత్వ నిర్మాణమే లక్ష్యంగా బీసీవై పార్టీ నూతన విభాగం ఏర్పాటవుతుందన్నారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఆసక్తి కలిగిన యువత శిక్షణ తరగతులకు హాజరుకావాలని నిర్మల యాదవ్ కోరారు.

రాములోరి కల్యాణానికి తలంబ్రాలు తయారు

విశాలాంధ్ర-పులివెందుల: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నిర్వహించే రాములోరి కల్యాణ మహోత్సవానికి సింహాద్రిపురం మండలంలో తయారు చేస్తున్నారు. ఆ మేరకు సింహాద్రిపురం మండలంలోని గురజాల గ్రామంలో గ్రామస్తుల ఆరాధ్యదైవమైన అప్పస్వామి ఆలయంలో భజన బృందాలు, భక్తులు పాల్గొని వడ్లు ఒలుచు, రాముడిని కొలువు అన్న పదాలను నుచ్చరిస్తూ తలంబ్రాలను తయారు చేశారు. అప్పస్వామి ఆలయ అర్చకులు లక్ష్మీప్రసన్న, మురళీమోహన్ దంపతుల నేతృత్వంలో గోటితో వడ్లు ఒలిచి తలంబ్రాల బియ్యం తయారు చేశారు. వీటిని ఖమ్మం జిల్లా భద్రాచలంలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా నిర్వహించే సీతారామ కల్యాణానికి ఉపయోగిస్తారని అర్చకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భూపాలపల్లి జిల్లాకు చెందిన తిరుపతమ్మ, రామదాసు దంపతులు వారి సొంత పొలంలో ఈ వడ్లను పండించారు. ప్రతి ఏటా భద్రాద్రి రాములోరి కల్యాణం కోసం వారు వడ్లను పంపించి ఈ మహోత్తర కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేస్తారు. తలంబ్రాల బియ్యం తయారు చేసిన వారికి దాతలు ధన్యవాదాలు తెలియజేశారు.

అబాకస్ ఒలంపియాడ్‌లో ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లి: ఆర్కే ఎడ్యుటెక్ సొల్యూషన్స్ వారు రాయలసీమ జోనల్ స్థాయిలో నిర్వహించిన అబాకస్ ఒలంపియాడ్‌లో వేంపల్లి ఉషా కిరణ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలియజేశారు. ఆదివారం కడపలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో ఏ కేటగిరీలో ఉషాకిరణ్ పాఠశాలకు చెందిన ఒకటవ తరగతి విద్యార్థి ఎల్. హేమంత్, రెండవ తరగతి విద్యార్థి,. శివ కార్తీక్ జోనల్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. రెండవ తరగతి విద్యార్థిని వెంకట భవ్య శ్రీ, నాలుగవ తరగతి విద్యార్థిని. వైష్ణవి తృతీయ స్థానాన్ని సాధించి నిర్వాహకుల నుండి జ్ఞాపికను, సర్టిఫికెట్ను పొందినట్లు కరస్పాండెంట్ తెలియజేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను , శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయినులను .శివజ్యోతి, ఎన్. మల్లీశ్వరి, పి కళ్యాణిలను కరస్పాండెంట్ అభినందించారు.

భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

జెన్‌కో ఎండీని కోరిన ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ జెన్‌కో ఎండీ శ్రీధర్‌బాబును జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కోరారు. ఈ మేరకు నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, సదరు రైతులతో ఎమ్మెల్యే ఆది విజయవాడలోని కార్యాలయంలో ఏపీ జెన్‌కో ఎండీ శ్రీధర్‌బాబును కలిశారు. ఆర్టీపీపీ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయంచేయాలని వారు ఎండీని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఆది శ్రీధర్‌బాబుకు వివరించారు. సమస్యను ఆలకించిన ఎండీ త్వరలో సానుకూల పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

మహా సంప్రోక్షణకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించే మహా సంప్రోక్షణకు టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఈనెల 5వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు మహా సంప్రోక్షణకు శ్రీకారం చుట్టున్నారు ఈ సందర్భంగా ఆలయాన్ని చలువ పందిళ్లతో విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు కోదండ రామాలయం ప్రాంగణంలో మహా యజ్ఞం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు వేదమంత్రాలు మధ్య మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించ నున్నారు. మహా సంప్రోక్షణకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్ననేపథ్యంలో తిరుమల నుండి 5 వేల లడ్డులను అధికారులు ఒంటిమిట్ట తెప్పించనున్నారు.

డాక్టర్ లాజర్ వేపరాల కు బ్యాంకాంగ్లో జరిగే

ప్రపంచ న్యూరోసైన్స్ సైకియాట్రీ కాన్ఫరెన్స్‌కు ఆహ్వానం



విశాలాంధ్ర-కడప వైవీయూ : థాయ్లాండ్ లోని బ్యాంకాంగ్‌లో ఎపిసిరస్ సైంటిఫికా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8,9 తేదీలో జరగనున్న వరల్డ్ న్యూరోసైన్స్ అండ్ సైకయాట్రి కాన్ఫరెన్స్-2025 నకు యోగివేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ వేపరాల లాజర్ కు సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ నుంచి ఆహ్వానం అందింది. రెండు రోజుల సదస్సులో డాక్టర్ లాజర్ 'డెమోగ్రాఫిక్ వేరియబుల్స్‌కు సంబంధించి కోవిడ్-19 గురై కోలుకున్న వ్యక్తుల క్షేమ, మానసిక ఆందోళన" అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పిస్తారు. రష్యా, ఇండోనేషియా, ఈజిప్ట్, కెనడా ఇంకా పలు ప్రపంచ దేశాల నుంచి హాజరయ్యే పరిశోధకులతో డాక్టర్ లాజర్ తన పరిశోధన జ్ఞానాన్ని పంచుకుంటారు. అంతర్జాతీయ సదస్సునకు వెళుతున్న డాక్టర్ లాజర్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఫణతి ప్రకాష్ బాబు, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ అధ్యాపకులు, స్కాలర్లు అభినందించారు.

ఎమ్మెల్యే ఆకేపాటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు

ఎమ్మెల్యే ఆకేపాటికి మేడా విజయ శేఖర్ రెడ్డి సవాల్

విశాలాంధ్ర -రాజంపేట: నీ చరిత్ర ఏంటో నా చరిత్ర ఏంటో బహిరంగంగా తెలుసుకుంటాం రా అని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తొ ఢీకొన్న చరిత్ర నాది నువ్వెంత అంటూ రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి కి సవాల్ విసిరిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి. మంగళవారం రాజంపేట పట్టణంలోని మేడా విజయ శేఖర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడా కుటుంబ స్థాయి గురించి మాట్లాడే అర్హత రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర నాథ రెడ్డికి లేదని ప్రశ్నించారు. 2006 జిల్లా పరిషత్, 2009 జనరల్ ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పీలేరులో ఢీకొని రాజకీయాలు చేసిన చరిత్ర నాది నా గురించి నీకు మాట్లాడే స్థాయి కాదనీ, మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాద్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడా కుటుంబ చరిత్ర గురించి చెప్పాలంటే మా పెదనాన్న కొడుకు మా అన్న మల్లికార్జున రెడ్డి 10 సంవత్సరాలు రాజంపేట ఎమ్మెల్యేగా పనిచేసి 2014 నుంచి 19 వరకు 700 కోట్ల రూపాయలు నిధులతో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసిన ఘనత కూడా మా మేడా కుటుంబానికే దక్కుతుందన్నారు. మేడా కుటుంబం అంటే సున్నితమైన కుటుంబం మల్లికార్జున రెడ్డి సౌమ్యుడు మంచి వ్యక్తి కాబట్టి ఆయన మీద నువ్వు తప్పుడు పోస్టర్లు వేయించావ్ అని, మల్లికార్జున రెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ రానివ్వకుండా ఆపడానికి నువ్వు చేసిన కుట్రలు కుతంత్రాలు అన్ని తెలుసు అంటూ విరుచుకుపడ్డారు. నీకు దమ్ముంటే నాపైన వేయించు పోస్టర్లు అంటూ ఫైర్ అయ్యారు. మేడా మల్లికార్జున రెడ్డి లా నేను అంత సౌమ్యుడుని కాదని,నీ చరిత్ర నా నోటితో చెప్తే ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఆనాడు పార్టీలో నువ్వు ఎవరో ఎవరికీ తెలియదనీ, ఆకేపాడు అంటే గోపాల్ రెడ్డి అని, నాయకుడంటే ఆయనే ఆయన పుణ్యంతో నే ఈరోజు అమరనాథ్ రెడ్డి అంటే ప్రజలకు తెలుసు అన్నారు. రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చరిత్ర పై మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు విడుదల చేసిన శ్వేత పత్రాన్ని చదివి వాటికి స్పందించి సమాధానాలు చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీని కానీ, మేడా కుటుంబం గురించి కానీ,తెలుగుదేశం నాయకులను కానీ విమర్శించే ముందర నీ స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్యే ఆకేపాటిని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్య నారాయణ, మాజీ మండల అధ్యక్షులు భువన బోయిన లక్ష్మీ నరసయ్య , రాము యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు ఇవ్వండి

సీఎంకు విజ్ఞప్తి చేసిన కడప ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళవారం సెక్రటేరియట్ కలిసి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. కడప నియోజకవర్గ ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతూ అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారని వివరించగా, సానుకూలంగా సీఎం స్పందిస్తూ, అభివృద్ధికి వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని గోవర్ధన్ తెలిపారు.

జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీ నలంద విద్యార్థులు

విశాలాంధ్ర-సిద్దవటం : స్థానిక శ్రీ నలంద పాఠశాల నుండి ఐఐటీ -జేఈఈ/నీట్ ఫలితాలలో జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పోటీ పరీక్షలకు అనుగుణంగా గత 9 సంవత్సరాల నుండి పాఠశాల స్థాయి నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఈ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక బహుమతులు కూడా సాధించారని గుర్తు చేశారు. అలాగే ఈ విద్యా సంవత్సరం ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ వారు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించే పోటీలలో శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు 8వ తరగతికి చెందిన ఎస్. తేజశ్రీ జోన్ స్థాయి 8వ ర్యాంకు సాధించగా 5వ తరగతికి చెందిన పి. ప్రవీణ స్టేట్ 3వ ర్యాంకులు సాధించారన్నారు. ఈ ఇద్దరు విద్యార్థులు ఈనెల 9వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని బహుమతులు అందుకుంటున్నాన్నారు. ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయాలు సాధించడంలో తమ పాఠశాల ఉపాధ్యాయుల కృషి , విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారంతోనే సాధ్యమయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివ, వైశాలి, లక్ష్మీనారాయణమ్మ, ప్రమీల తదితర ఉపాధ్యాయులు విద్యార్థినీ లను అభినందించారు.

విద్యుత్ శాఖ పురోభివృద్ధిలో లైన్‌మెన్ల పాత్ర కీలకం

కడప ఆపరేషన్ ఈఈ హరిసేవ్యా నాయక్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యుత్ శాఖ పురోభివృద్ధిలో లైన్‌మెన్ల పాత్ర ఎంతో కీలకమని కడప ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిసేవ్యా నాయక్ అన్నారు. మంగళవారం లైన్‌మెన్ దివస్ సందర్భంగా కడప డివిజన్ కార్యాలయంలో ఓఅండ్ఎం స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి, కేక్ కటింగ్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా హరిసేవ్యా నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ॄఆధ్వర్యంలోని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆఫ్ ఇండియా లైన్‌మెన్లను ఫ్రంట్ లైన్ వర్కర్లుగా గుర్తించి 2021 సంవత్సరం నుంచి ప్రతిభ చూపిన లైన్‌మెన్లకు అవార్డులు ఇస్తోందన్నారు. జిల్లాలో ఉన్న లైన్‌మెన్లు కూడా ఈ అవార్డులు తీసుకునేందుకు పోటీ పడాలని సూచించారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ చేసే సిబ్బంది ఒక యూనియన్‌గా ఏర్పడి సమిష్టిగా ఉండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న యూనియన్ సభ్యులు, భారీ సంఖ్యలో ఎనర్జీ అసిస్టెంట్లు, జేఎల్ఎంలు, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

టైక్వాండో నందు బ్లాక్ బెల్ట్ సాధించిన

ఎస్వి టైక్వాండో అకాడమీ విద్యార్థినిలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్వీ తైకాండో అకాడమీ నందు ఇద్దరు విద్యార్థి నిలు బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈ బ్లాక్ బెల్ట్ సాధించిన చిన్నారులు హరిణి 11 సంవత్సరాలు, ఎస్తేరు రాణి 12 సంవత్సరాలు కలిగిన ఈ చిన్నారులు బెంగళూరు నందు నిర్వహించిన టైక్వాండో టెస్ట్ నందు పాల్గొని బ్లాక్ బెల్ట్ సాధించడం జరిగింది. వీరికి ట్రైనర్ శ్రీనివాసులు, మాస్టర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా వీళ్ళు మాస్టర్ దగ్గరే శిక్షణ పొంది ఈ విజయాన్ని సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ద్వారా టైక్వాండో శిక్షణ ఉదయం, సాయంత్రం ఇస్తున్నామనీ ఈ అవకాశాన్ని ప్రొద్దుటూరు పట్టణ విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.